జాతీయ క్రీడలకు బచ్చోడు విద్యార్థి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 23: మండలంలోని బచ్చోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి చింతల సిద్దు జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సిద్దును జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. సిద్దును శనివారం హెచ్ఎం కృష్ణమోహన్, ఎస్ఎంపీ చైర్మన్ సైదులు సర్పంచ్ హరితారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పీవీ.రమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో 'ముక్కోటి ఏకాదశి'

ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

ఖమ్మం, సత్తుపల్లి, వైరాల్లో కిటకిటలాడి ఆలయాలు

రఘునాథపాలెం/ సత్తుపల్లి/ కారేపల్లి/ వైరా టౌన్/ వైరా రూరల్/ కొణిజర్ల, డిసెంబర్ 23:, డిసెంబర్ 23: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని జిల్లా ప్రజలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముక్కోటి సందర్భంగా తెల్ల వారుజామున 4 గంటల నుంచే ఆలయాల వద్ద భక్తులు పోటెత్తి కన్పించారు. ఖమ్మం నగరంతోపాటు రఘునాథ పాలెం మండలంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తరద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామిని తిలకించిన భక్తులందరూ తన్మయత్వం పొందారు. ఖమ్మం పాండురంగాపురంలో ఆలయ కమిటీ బాధ్యులు బీ.కృష్ణ, బత్తిని ఉపేందర్, కుర్రా మాధవరావు, శీలం శ్రీను, జి.గోపి, బీ.సురేశ్, చిర్రా రాంబాబు, హతీరాం, యల్లంకి నర్సింహారావు, కృష్ణారెడ్డి, యలగందుల సత్యనారాయణ, కొట్నాల ఉపేంద్రాచారి, ఆలయ ప్రధానార్చకులు అంబడిపూడి రవికుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కాగా, సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లోనూ ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ధనుర్మాసం శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారని, ఈ రోజు స్వామివారిని దర్శిస్తే మూడు కోట్ల మంది దేవతలను దర్శించుకున్నట్లపుతుందని అర్చకులు ఉపదేశం చేశారు. కారేపల్లి సంత వేంకటేశ్వరస్వామిని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ దర్శించుకున్నారు.

ఖమ్మం రూరల్ మండలంలోని టీఎన్‌జీవోస్ కాలనీ ఆలయాల వద్ద భక్తుల సందడి

యాద్రాద్రి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల

యాదాద్రి ఆలయంలో మంత్రి తుమ్మల పూజలు

ఖమ్మం, డిసెంబర్ 23: ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఉత్తర ద్వారంలో స్వామివారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకీ సేవలోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తొలి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

నాయకన్‌గూడెంలో ఉత్తర ద్వార దర్శనంలో స్వామి..

ముదిగొండ మండలం ముత్తారంలో..

సత్తుపల్లిలో...

వైరాటౌన్ : ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కారేపల్లి : పూజల్లో పాల్గొన్న భక్తులు

ఎర్రుపాలెం మండలం వెంకటాపురంలో..

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చింతగుంట్ల సురేష్**, S/o : **ప్రకాశం, వయస్సు** : 32 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 3-128, గండగలపాడు గ్రామం వైరా మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు అస్తి :

ఖమ్మం జిల్లా వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో చేరిన ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, వైరా మున్సిపాలిటీలో చేరిన సోమవారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గండగలపాడు గ్రామంలోని గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణము : 177.77 చ॥గ॥=148.63 చ॥మీ॥ గల ఇంటి నెం. 3-123A/1, PTIN No. 1212403288, **డాక్యుమెంట్ నెం. 3530/2023** గా గల గృహము యొక్క ఆర్సీసీ నిర్మాణ వైశాల్యం : 200.00 చ॥అ॥, అట్టి గృహము యొక్క వయస్సు : 09 సం॥లు, వార్షిక అద్దె రూ. 6000/- విద్యుత్ సర్వీసు మీటరు మున్సిపాలిటి వారి నిటి పంపు యుక్తముగా గల స్థిరాస్తి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు:** పూర్ణకంటి లక్ష్మయ్య గారి భూమి, **పడమర** : మున్సిపాలిటి రోడ్డు, **ఉత్తరం** : కొమ్ముగిరి నరసమ్మ గారి భూమి, **దక్షిణము** : మున్సిపాలిటి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పానుగోటి నాగ ఉదయ శ్రీ** D/o : **రామారావు, వయస్సు** : 25 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 00, చింతకాని గ్రామం మరియు మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు అస్తి :

ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం జిల్లా పరిషత్ మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని బోనకల్ మండల పరిషత్ చిరునోముల గ్రామపంచాయితీ ఏరియాలోని 132/A2 నందు గల య.2-10 కుంటలు Lr. Roc No. 32/2021, DTCPO/KMM/Layouts, Date : 12/05/2021, **డాక్యుమెంట్ నెం. 2185/2021** ద్వారా పర్మిషన్ పొందిన ప్లాట్ నెం. 9 నందు గల 161.10 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:**10/P2, **దక్షిణము** : 9/P, **పడమర** : 33 అడుగుల రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.8/P.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గరిడి రాంబాబు**, S/o : **కోటేశ్వరరావు, వయస్సు** : 38 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 1-1/9, వి.వి.పాలెం, ఖమ్మం అర్బన్, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు అస్తి :

ఖమ్మం రిజిష్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం పట్టణ మున్సిపల్ ఏరియాలో ఏ వార్డునకు చెందనటువంటి బుర్హాన్‌పురం సర్వే నెం. 61 మిం.లే ఖాళీ స్థలము, ప్లాటు నెం. (4), **డాక్యుమెంట్ నెం. 5526/2009** గల విస్తీర్ణము : 242.00 చ॥గ॥ = 202.34 చ॥మీ॥ గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం.9, **పడమర** : 40'-0'' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 5, **దక్షిణం** : 40'-0'' వెడల్పు గల రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వొగ్గు ప్రకాష్ రావు** S/o : **సోమయ్య, వయస్సు** : 50 సం॥లు, **వృత్తి** : ఉద్యోగం, **నివాసం** : ఇ.నెం. 4-175, మధిర గ్రామం మరియు మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు అస్తి :

ఖమ్మం రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ మధిర మున్సిపాలిటీలోని మధిర పట్టణము నందుగల మధిర గ్రామరెవిన్యూ రికార్డునకు చెందిన సర్వే నెం. 54/ఇ/2, 54/ఆ/2-2, 54/ఆ/2, మింజుమలే, **డాక్యుమెంట్ నెం. 1884/2021** ప్లాట్ నెం.39 మరియు 40 బాపత్తులో నుండి 292.54 చ॥గ॥ గల ఖాళీ నివేశనే స్థలమునకు హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం.39 పార్టు స్థలము, **దక్షిణము** : ప్లాట్ నెం. 45 మరియు 46 స్థలాలు, **పడమర** : ప్లాట్ నెం.40 పార్టు స్థలం, **ఉత్తరం** : ప్రతిపాదిత రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేర్ రెహన,** W/o : **రబ్బాన, వయస్సు** : 31 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 5-2-240/1ఏ, ముస్తాఫానగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు అస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెస్సుల రిజిష్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం రెవిన్యూ జిల్లా, తిరుమలాయపాలెం మండలం, గోల్‌తండ గ్రామ పంచాయితీ పరిధిలో, పాతర్లపాడు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 243/ఆ2, 244/4, 245ఆ2/2, 245ఆ5/2, 248/ఆ1, 248ఆ2/1, 248/ఇ2, 243/ఆ1/2, 229/ఆ5/1, 229/ఆ6/1 మరియు 229/ఇ1/2 మిం.లే. ఖాళీ స్థలము ప్లాటు నెం. 82, విస్తీర్ణము : 133-33 చ॥గ॥ = 111-47 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 6901/2019** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** ప్లాటు నెం. 126, **పడమర** : 30'-0'' వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 81, **దక్షిణం** : ప్లాటు నెం. 83

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

నా క్లయింట్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తిరువూరు బ్రాంచి మేనేజరు గారి సంజాయిషీతో యావన్మందికి తెలియజేయునది ఏమనగా! యన్‌టిఆర్ జిల్లా , గంపలగూడెం మండలం, ఆమముల్లంక గ్రామ కాపురస్తురాలు సిరసాని వెంకటమారావు (లేటు) గారి భార్య **సిరసాని పుల్లమ్మ** అను వారికి చెందిన ఈ దిగువ షెడ్యూలులో ఉదహరించిన ఆస్తిని నా క్లయింట్ బ్రాంచికి తనఖా యుంచి ఋణము పొందదలచినారు. అందుకు గాను ఎవరికైననూ ఆక్షేపణలు, అభ్యంతరములు వున్న యెడల ఈ దిగువ చిరునామాదారుకు, ఈ ప్రకటన వెలుబడిన వారము రోజులు లోపు లిఖిత పూర్వకముగా తెలియజేయగలందులకు కొరడమైనది. దర్శిలా వచ్చు అభ్యంతరములు స్వీకరించబడవు.

షెడ్యూలు

తెలంగాణ స్టేట్, ఖమ్మం జిల్లా, ఖమ్మం నగర కార్పోరేషన్ పరిధిలోని శాంతినగర్ వీధిలోని డోర్ నెం. 5-2-15 గల ఆర్‌సిసి రూఫ్ గల గృహము ఖాళీ స్థలము యుక్తముగా విస్తీర్ణము : 70 చ॥గ॥లు నిర్మాణ వైశాల్యం ఆర్‌సిసి రూఫ్ 520 చ॥అ॥ గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : కోలముడి సువర్ణమ్మ గారి ఇల్లు, **దక్షిణము** : కార్పోరేషన్ సిసి రోడ్డు, **పడమర** : దారా సుందరి గారి ఇల్లు, **ఉత్తరం** : జూకంటి వీరబాబు గారి ఇల్లు.

డాక్యుమెంట్ నెం. 77/2016 ఆఫ్ యస్.ఆర్.ఓ., ఖమ్మం

చింతల వెంకటరెడ్డి
అడ్వకేట్, తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా
సెల్ : 9440764148

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం..

ఖమ్మం డివిజన్ కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా జాఫర్ మదన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్

అధ్యక్షుడిగా ఎన్నికైన జాఫర్ మదన్

ప్రధాన కార్యాదర్శి పీ.శ్రీకాంత్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 23: ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ ఎన్నిక బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో శనివారం జరిగింది. ఖమ్మం డివిజన్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఆక్స్‌ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ జాఫర్ మదన్, ప్రధాన కార్యదర్శిగా విన్‌ఫీల్డ్ స్కూల్ కరస్పాండెంట్ పీ.శ్రీకాంత్, ట్రెజరర్‌గా నలంద స్కూల్ కరస్పాండెంట్ కే.సూరిబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కేసా వీరన్న, అజారుద్దీన్, నాయుడు వెంకటేశ్వరావు, నాసరయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల బాధ్యులు సాంబశివారెడ్డి, అప్పారావు, రమణారావు, రవిమారుత్, శశిధర్, శ్రీధర్, రాంచందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, సృజన్, త్రివేణి, వైవీ, బ్లూమింగ్ మైండ్స్ స్కూల్ కరస్పాండెంట్ పీ.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన నూతన కమిటీ బాధ్యులను ఫెమా అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరావు, ఏపీజీఎంఏ రాష్ట్ర నాయకుడు ఎం.వీరారెడ్డి, డిగ్రీ కాలేజీ నాయకులు నవీన్, ప్రభాకర్‌రెడ్డి, ఏపీజేఎంఏ జిల్లా అధ్యక్షుడు చల్లా శేషగిరి, న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ తదితరులు అభినందించారు.

'పీవీ నర్సింహారావు సేవలు చిరస్మరణీయం'

సత్తుపల్లి, డిసెంబర్ 23: దేశానికి, దేశ ఆర్థిక రంగానికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అందించిన సేవలు చిరస్మరణీయమని బ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో శనివారం నిర్వహించిన పీవీ వర్ధంతి సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు కొడిమెల అప్పారావు, ఎమ్మెస్సార్ శర్మ, పీవీ మల్లికార్జునరావు, మాదిరాజు వేణు, పీ.వెంకటరమణారావు, సుబ్బారెడ్డి, సుబ్బారావు, వినోద్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

మధిర, డిసెంబర్ 23: పసూరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ పబ్బతి రవికుమార్ సహకారంతో మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి క్రిస్మస్ సందర్భంగా శనివారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, కౌన్సిలర్లు మల్లాది వాసు, బిక్కి ప్రసాద్, మునుగోటి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాపను రక్షించిన పోలీసులు

మధిర, డిసెంబర్ 23: మధిర రైల్వేస్టేషన్‌లో ఓ చిన్నారి తిరుగుతుండగా గమనించిన రైల్వే పోలీసులు రక్షించారు. ఆ చిన్నారి ఖమ్మం చైల్డ్‌కేర్‌కు అప్పగించారు. చిన్నారి వివరాలు తెలిసిన వారు 871265 8589 నెంబర్‌ను సంప్రదించాలని జీఆర్‌పీ ఎస్సై పీ.భాస్కర్‌రావు తెలిపారు.

నేలకొండపల్లిలో మంత్రికి ఘన స్వాగతం

కూసుమంచి(నేలకొండపల్లి), డిసెంబర్ 23: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శనివారం కాంగ్రెస్ నాయకులు జిల్లా సరిహద్దు నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో ఘనస్వాగతం పలికారు.

కవిత్వం, కథలను ప్రోత్సహిండమే 'ఖమ్మం ఈస్తటిక్స్' ఉద్దేశం

మాట్లాడుతున్న రవిమారుత్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 23: తెలుగు సాహిత్య రంగాలైన కవిత్వాన్ని, కథలను ప్రోత్సహించడమే ఖమ్మం ఈస్తటిక్స్ ప్రధాన ఉద్దేశమని సంస్థ బాధ్యుడు పీ.రవిమారుత్ పేర్కొన్నారు. ఖమ్మం ఈస్తటిక్స్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని హార్వెస్ట్ పాఠశాలలో శనివారం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు కవులను పోత్రహించేందుకు కవిత్వాన్ని, కథలను సేకరించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రతిభావంతులకు బహుమతులను ప్రదానం చేశామన్నారు. ఈ సభకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాహితీ వేత్తలు, ప్రముఖ రచయిత్రి కత్తి పద్మ, ఎల్ఎస్ఆర్ ప్రసాద్, ప్రసాదమూర్తి, రమణమూర్తి, సంకిరెడ్డి నారాయణరెడ్డి, రమణజీవి, ముకమల చక్రధర్, అనంతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 2023-ఈస్తటిక్స్ పోటీలకు 100కుపైగా కవితా సంపుటాలు, 140కుపైగా కథలు వచ్చినట్లు తెలిపారు. ఖమ్మం ఈస్తటిక్స్ బాధ్యులు ప్రసేన్, సీతారాం, మువ్వా శ్రీనివాసరావు, వంశీకృష్ణ, ఫణి మాధవి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

శ్రీదివ్య మణికంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాపడి పూజ

రఘునాథపాలెం, డిసెంబర్ 23: ఖమ్మం ముస్తాఫానగర్ ప్రాంతం శనివారం 'స్వామియే శరణం అయ్యప్ప.. అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప' నామస్మరణలతో మార్మోగింది. ఖమ్మం ముస్తాఫానగర్‌కు చెందిన శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపాకతిళ్ల నారాయణ నంబూద్రి చేత మహాపడి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు వేలాదిగా తరలివచ్చారు. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ శరణుఘోషతో అయ్యప్ప మాలధారణ స్వాములు శబరిగిరీశుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కోదాడ భాస్కర్ గురుస్వామి భజనా బృందం ఆలపించిన పాటలు భక్తులను తన్మయత్వంలోకి ముంచెత్తాయి. పలు దేవతామూర్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. సేవా సమితి చైర్మన్ చిర్రా రవి, ప్రధాన కార్యదర్శి పుట్ట మల్లికార్జున్, కోశాధికారి చెరుకూరి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సిరవటి కరుమారయ్య, బండారు ఏడుకొండలు, గడ్డం అయోధ్య, కూరపాటి రవితేజ, శేఖర్, మాచర్ల నరేశ్. అర్జున్‌రాజు, కృష్ణమూర్తి, రాంబాబు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న మాలధారులు

యువజనోత్సవాల్లో గురుకుల విద్యార్థినులకు బహుమతులు

వైరాటౌన్, డిసెంబర్ 23: 27వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా ఈ నెల 22న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో వైరా బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థినులు బహుమతులు సాధించారు. ఈ ఉత్సవాల్లో వారు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనల్లో మార్తమ్మ, సింధు, సోనాశృతి, సింధుజ, నిహారిక, అనుష్క, నందిని అనే విద్యార్థినులు ప్రతిభ చూపి బహుమతుల సాధించారు. జనవరి 24న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఉత్సవాల్లో వీరు పాల్గొననున్నారు. బహుమతులు సాధించిన విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

నిరుపేదలకు దుస్తులు, భోజన ప్యాకెట్ల పంపిణీ

దుస్తులు, భోజన ప్యాకెట్టు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

రఘునాథపాలెం, డిసెంబర్ 23: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాచకులు, నిరుపేదలకు దుస్తులు, భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఖమ్మంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ.. తమ న సేవా కార్యక్రమాల్లో భాగంగా నిత్యం పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని, భోజనం ప్యాకెట్లు అందజేస్తున్నామని వివరించారు. ట్రస్ట్ సభ్యులు కుక్కల ప్రవళిక, రామలక్ష్మమ్మ, సీహెచ్ అలేఖ్య, జంబవ సొసైటీ సభ్యులు పంది వేణు, సైదులు, వీరస్వామి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

కల్లూరులో ముస్తాబైన పునీత చిన్నతేరేజమ్మ చర్చి

కేక్ కట్‌చేస్తున్న ఓసీ పీవో నర్సింహారావు

క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు/ కారేపల్లి, డిసెంబర్ 23: ఈ నెల 25న జరిగే క్రిస్మస్ పండుగ కోసం మండల వ్యాప్తంగా క్రైస్తవ మందిరాలన్నీ ముస్తాబయ్యాయి. కల్లూరులో పునీత చిన్నతేరేజమ్మ, ఆర్‌సీఎం, సీఎస్ఐ, పెంతుకోస్తు, ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చిలతో పాటు మండలంలోని పలు చర్చిలను నిర్వాహకులు రంగులు, విద్యుద్దీపాలతో అలంకరించారు. చర్చిల ఆవరణలో క్రీస్తు పుట్టుక వృత్తాంతాన్ని గుర్తుచేస్తూ బెత్లెహేమ్ నగరంలో తూర్పు దిక్కున ఉదయించిన నక్షత్రాన్ని ఆనవాలుగా ఏర్పాటు చేశారు. పశువులపాకలో ఏసుక్రీస్తు జన్మించినట్లుగా, ఆయనకు తల్లి మరియ జన్మనిచ్చినట్లుగా, ఆ చెంతనే గొర్రెల కాపరులు ఉన్నట్లుగా బొమ్మలను ఏర్పాటు చేశారు. కాగా, క్రైస్తవ భక్తుల షాపింగ్‌లతో పట్టణాల్లోనూ దుకాణాలు కూడా కళకళలాడుతున్నాయి. కారేపల్లి మండలంలోని చర్చీలు కూడా క్రిస్మస్ వేడుకలకు ముస్